# కర్నూలు । నంద్యాల
# వార్త
27 జూలై 2025 ఆదివారం పేజీలు 4


## శ్రీశైలం జలాశయం నుండి పరుగులిడుతున్న గంగమ్మ

**శ్రీశైలంప్రాజెక్టు, జులై26, ప్రభాతవార్త**

గంగమ్మ ఉప్పొంగుతూ బిరబిరా సాగిపోతుంది. క్రస్ట్‌గేట్ల నుండి రివ్వున ఎగిసిపడుతూ ముందుకు దూసుకుపోతుంది. జలదారలతో కదం త్రొక్కుతూ మంచు జల్లులతో పర్యాటకులను పలకరిస్తుంది. గంగమ్మ చిరుజల్లుల పలకరింపులతో శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకుల తాడిడి పెరుగుతుంది. కొండకోనల నడుమ కృష్ణమ్మ పరుగులిడుతూ శ్రీశైలం రిజర్వయర్ వద్దకు చేరుకుంటుంది. ఈక్రమంలోనే వచ్చిచేరుతన్న వరద ఉధృతి ప్రవాహ వేగంను యధావిధిగా డ్యాం రెడియల్ క్రస్ట్ గేట్ల గుండా దిగువ నాగార్జునసాగర్‌కు గత నాలుగు రోజుల నుండి విడుదల చేయడం జరుగుతుంది. కాగా ఒకొక్క క్రస్ట్‌గేటును 10అడుగుల ఎత్తుమేరకు తేరిచి రెండు గేట్ల స్పిల్‌వే గుండా 53,856 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నాం 12గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 202.0439 టియంసిలుగా ఉంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల క్రస్ట్‌గేట్ల నుండి 35,622 క్యూసెక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 34,286 క్యూసెక్కుల నీరు, సుంకేసుల నుండి 32,808 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,168 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.



## గిరిజన గురుకుల.. పాఠశాలలో ఫుడ్ పాయిజన్

: 20 మంది విద్యార్థలకు అస్వస్థత



**నంద్యాల, జూలై 26, ప్రభాతవార్తప్రతినిధి**

పాణ్యం గిరిజన గురుకుల పాఠశాల్లో శుక్రవారము రాత్రి ఫుడ్‌ఫాయిజన్ కావడంతో 20 విద్యార్థులు అస్వస్థతకుగురి అయిన సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. అయితే శుక్రవారం రాత్రి నుండే వాంతులు, విరేచనాలతో విద్యార్తులు అల్లాడారు .పరిస్తితి చాలా వియర్‌గా ఉండటముతో వారిని వారిని పాణ్యం అసుపత్రికి తరలించారు. ప్రస్తుతము వారి అరోగ్యము నిలకడగా ఉన్నట్లు వైద్యల ద్వారా సమాచారము. విద్యార్థుల ఫుడ్‌పాయిజన్‌పై జిల్లా కలెక్టరు చాలా సీరియస్ కావడము జరిగింది. దీనితో జిల్లా వైద్యాదికారి హుటా హుటిన పాణ్యం ప్రభుత్వం అసుపత్రికి చేరుకుని వారి అరోగ్యపరిస్థిపై అరా తీశారు శనివారము మద్యహ్నామునకు వారి అరోగ్యము నిలకడగా ఉన్నట్లు వైద్య అరోగ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేశారు.



# దేశం ఎమ్మెల్యేలలో.. టెన్షన్..!

- అమాత్య పదవుల కోసం మల్ల గుల్లాలు..
- సిమలో ఆరుగురు మంత్రులకు మార్పులు చేర్పులు అంటూ ప్రచారం?
- నంద్యాల జిల్లాలో ఎంఎల్‌ఏ బుడ్డాకు మంత్రివర్గంలో అవకాశం దక్కేనా..!?
- ఉమ్మడి జిల్లాలో మార్పులు..?



**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొంత మంది మంత్రుల పనితీరుపై పార్టీ ఆదిష్టానం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అసంతృప్తి ఎంఎల్‌ఏల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలోనే గత నాలుగు రోజుల నుంచి ఆగష్టు 6వతేదిన జరగబోయో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ సమావేశంలో కొంత మందికి అవకాశం కల్పించడం జరుగుతుందని సోషల్ మీడియాలో విపరితంగా వైరల్ అవుతుంది. ఈ నేపథ్యంలోనే రాయలసీమ జిల్లాలోని ఎంఎల్‌ఏలకు టెన్షన్.. మొదలైందని చెప్పవచ్చు.**

**ఆత్మకూరు, జూలై26, ప్రభాతవార్త:** ఆగష్టు 6వతేదిన మంత్రివర్గ విస్తీర్ణంలో సీనియర్ ఎంఎల్‌ఏలకు అవకాశం కల్పించాలనే ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. నంద్యాల జిల్లాలోని సీనియర్ ఎంఎల్‌ఏగా శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డికి రాష్ట్ర మంత్రివర్గ విస్తీర్ణంలో అవకాశం దక్కుతుందని పలువురు సీనియర్ నేతలు, రాజకీయ విశ్లేషకులు, మేదావులు చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో సంవత్సరం సుపరిపాలన తొలి అడుగులోనే శ్రీశైలం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమాలతో నియోజకవర్గానికి కోట్లాదిరూపాయాల నిధులు మంజూరు చేయించుకోని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అభివృద్ది పనులను చేపట్టారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో, గ్రామాలలో ప్రజా సమస్యలు తెలుసుకుంటూ సుపరిపాలన తొలి అడుగ అంటూ ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలపై ఇంటింటికి తిరుగుతూ వివరిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతూ కష్టం వచ్చిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ నియోజకవర్గంలోనే ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేక రాజకీయాలు కొనసాగిస్తున్నప్పటికి ప్రజా అభిమానంతో నియోజకవర్గంలో గ్రామాలు, పట్టణాల అభివృద్దికి అన్ని విదాలుగా కొత్త హంగులతో బాటలు వేస్తున్నారు. నియోజకవర్గంలోని దేశంలోనే ఎంతో ప్రసిది గాంచిన శ్రీశైలం శైవక్షేత్రాని తిరుమల తిరుపతి తరహాలో అభివృద్ది చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఆత్మకూరు మున్సిపాలిటి మంచినీటి వసతులు, ప్రాజెక్టులు, చెరువులు అభివృద్ధి పనులతో పాటు శ్రీశైలం నియోజకవర్గం పర్యటక రంగం హబ్‌గా తీర్చిదిద్దడమే ఆశయం. రాష్ట్రంలో త్వరలో జరగబోయో మంత్రివర్గ విస్తీర్ణం క్యాబినెట్‌లో కొత్తవారికి అవకాశం కల్పిస్తే శ్రీశైలం నియోజకవర్గం నుంచి ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అవకాశం వస్తుందని పలువురు అభిమానులు, పార్టీ శ్రేణులు, నాయకులు, మేదావులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైన్నప్పటికి రాష్ట్ర వ్యాప్తంగా జరగబోయో కొత్త క్యాబినెట్ మంత్రి వర్గ విస్తీర్ణంలో శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి జిల్లాలోనే ప్రత్యేక స్థానం ఉన్నప్పటికి కూటమి ప్రభుత్వం ఆగష్టు 6వతేదిన మంత్రి వర్గ స్థానంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి అవకాశం వరించనుందా అనే విషయాని వేచిచూద్దాం.

### ఇన్‌చార్జ్ బాధ్యతల్లో..
## అర్హత లేకున్నా.. అందలమా..!?

**శ్రీశైలంప్రాజెకు ట, జులై26, ప్రభాతవార్త**



అర్హత లేకున్నా... అందలమా..? శ్రీశైలం ఇంజ నీరింగ్ విభాగంలో విధులు నిర్వర్తించే ఓ ఇంజనీరు అధికారికి పైస్థాయి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించడం పైదేవదాయశాఖ ఉన్నాతాదికారులకు ఓ వ్యక్తి ద్వారా పిర్యాదులు అందినట్లు విశ్వసనీయ సమాచారం. అ యొక్క పిర్యాదు నకలు కాఫీలు శ్రీశైలక్షేత్రంలో వైరల్‌గా మారాయి. ఈక్రమంలోనే పిర్యాదును స్వీకరించిన దేవదాయశాఖ ఉన్నాతాధికారులు వాస్తవాలను వెలికితీసే క్రమంలో శ్రీశైలదేవస్థానం ఈఓ కు ఈ నెలలో లేఖ జారి చేసినట్లు తెలిసింది. ఈ లేఖ శ్రీశైలక్షేత్రంలోని ఉధ్యోగుల్లో, స్థానికుల్లో చర్చానీయాంశంగా మారింది. అ ఇంజనీరుకు ఇన్‌చార్జ్ బాధ్యలను అప్పగించేటప్పుడు క్షేత్ర పాలనాదికారికి, ఉన్నాతాదికారులకు తెలియకుండానే జరిగిందా..? తెలిసే జరిగిఉంటే..? ఆనాడు అర్హతలు లేకుండా భాధ్యతలు అప్పగించడంలో అంతర్యం ఏమైన ఉందా..? అన్న విషయం వెలుగు చూడాల్సి ఉంది. దేవదాయశాఖ ఉన్నతాధికారులు జారి చేసిన లేఖపై శ్రీశైలదేవస్థానం అదికారులు విచారణ అనంతరం ఎటువంటి సమాదానం లేఖ పంపుతారో వెచిచూడాల్సి ఉంది.

**శ్రీశైలదేవస్థానం ఈఓ వివరణ:**

శ్రీశైలం ఇంజనీరింగ్ విభాగంలో ఇంజనీరుపై చేసిన ఆరోపణ లేఖ, దేవదాయశాఖ ఉన్నాదికారుల నుండి జారిచేసిన లేఖపై ప్రభాతవార్త చరవాణీ ద్వార ఈఓ ఎం.శ్రీనివాసరావును వివరణ కొరగా పిర్యాదు చేసిన దానిపై ఉన న్నతాధికారుల అదేశాల మేరకు విచారణ జరిపి తదుపరి నివేదిక పంపడం జరుగుతుందని తెలిపారు.

### సిహెచ్‌సిలో గర్భిణీల అవస్థలు..
## పట్టించుకోండి సారూ..!

- ప్రయోగశాల, ఔషధశాల వద్ద నేలపై కూర్చొని వేచి చూస్తున్న వైనం..
- బెంచీలు ఏర్పాటుచేయాలని వృద్దులు, గర్బిణీల వినతి..



**వెల్దుర్తి, జులై26, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో కోట్లాది రుపాయలు ఖర్చు చేసి గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి పాలకులు, ప్రభుత్వ అధికారులతో కలిసి కమ్యూనిటీ ఆరోగ్యకేంద్రం (సిహెచ్‌సి)ని వైద్యులు, వైద్య సిబ్బంది, అత్యాధునిక వైద్యపరికరాలతో ప్రారంభించారు. అయితే వైద్యసిబ్బంది కొరత ఉందని సమాచారం, నర్సులు సైతం ఎక్కువగా లేరని ఓపి మాత్రం చాలా ఎక్కువగా ఉంటుంది.

**-మందుల కొరత ఉన్నట్లు రోగులు చెప్తున్నారు..**

కొన్ని మందులు బయట తెచ్చుకోవాలని రోగులకు సంబంధిత వైద్యసిబ్బంది చీటీలు రాసి ఇస్తున్నారని చెప్తున్నారు. సిహెచ్‌సి వైద్యశాలలో మందుల కొరత ఉన్న విషయం వైద్యశాల సూపరింటెండెంట్ కల్పించుకొని జిల్లా అధికారులకు తెలిపి అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని రోగులు కోరుతున్నారు. అనారోగా ్యనికి గురైన రోగులు వైద్యశాలకు వచ్చి ఓపి తీసుకొని వైద్యులకు చూపించుకొని వారు రాసిన మందులను ఇవ్వాలని ఔషధగది వద్దకు వెళితే వారు డాక్టర్ రాసిన చీటీలో కొన్ని అందుబాటులో లేవని చెబుతున్నారు. అడ్మిషన్ అయిన వారు తప్పకుండా బయటకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి.

**- ఔషధశాల వద్ద నేలపై కూర్చొని వేచి చూస్తున్న వైనం...**

వివిధ రకాల రోగాల బారిన పడి వైద్యం కోసం వెల్దుర్తి సిహెచ్‌సికి వచ్చిన రోగులకు వైద్యులు వైద్య పరీక్షలకై వ్రాసి ఇవ్వగా ప్రయోగశాల వద్దకు వివిధ రకాల రక్త, తదితర పరీక్షలకు వెళ్లగా అక్కడ రోగులు గంటల తరబడి నిలబడలేక, వృద్దులు, నిండు గర్భిణీలు నేలపై కూర్చొని తాము గంట, రెండు గంటల నుంచి వేచి చూస్తున్నామని చెప్తున్నారు. రిపోర్టులు ఇచ్చే ందుకు సైతం ఆలస్యం అవుతుందని రోగులు తెలిపారు. అక్కడి సిబ ్బంది రోగులను చీదరించుకుంటున్నారని తెలిసింది. అదేవిధంగా ఔషధశాల వద్ద మందులు తీసుకునేందుకు వెళ్లిన రోగులకు మందులు అందుకునేందుకు కాస్తా కిందకు వాలి అందుకోవాల్సి వస్తుంది. గర్బిణీలు, వృద్దులకు అక్కడ ఒక కురి ్చ, బెంచీ ఏర్పాటుచేయాలని రోగులు కోరుతున్నారు.

## దుర అలవాట్లకు దూరంగా ఉండాలి

- బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలి : ఎస్ఐ శివాంజల్

**మంత్రాలయం, జూలై26, ప్రభాతవార్త;**



విద్యార్థులు దుర అలవాట్లకు దూరంగా ఉండి, బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ సూచించారు. ఈ మేరకు శనివారం మంత్రాలయంలో జిల్లా పరిషత్ పాఠశాలలో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, క్రైమ్ ఎగెనెస్ట్ విమెన్, సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడరాదన్నారు. తోటి విద్యార్థినీల పట్ల దురుసుగా ప్రవర్తించరాన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువులో పోటీతత్వం ఉండాలని బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హంపయ్య, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## 65 ఏళ్లు నిండిన వారికి.. ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

: కార్యక్రమాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ డా.న వ్య

**కర్నూలు, జూలై 26, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య శనివారం వీకర్ సెక్షన్ కాలనీ నందలి 65 సంవత్సరములు దాటిన కార్డుదారులకు ఇంటి వద్దనే రేషన్ డెలివరీ చేయించారు. కర్నూలు జిల్లాలో 46283 మంది కార్డుదారులు 65 సంవత్సరములు పైబడిన వారు ఉన్నారు. ఈరోజుకి దాదాపుగా 10000 (21 ) మంది 65 ఏండ్లు పైబడిన కార్డుదారులకు జిల్లా వ్యాప్తంగా ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందజేయడమైనది. జాయింట్ కలెక్టర్ 65 ఏళ్లు దాటిన కార్డుదారులు విచారణ చేసిన సమయంలో వాళ్లు ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేయడంతో సంతృప్తి వ్యక్తం చేసినారు..రేషన్ షాపుల వద్దకు వెళ్లి వరుసలో నిలబడి గంటల పాటు వేచి చూసి సరుకులు తీసుకోవలసిన ఇబ్బందులు తొలగిపోయినట్లుగా తెలిపినారు

## సహకార సంఘం బలోపేతానికి.. కృషి చేయాలి

- అర్లబండ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా నాడిగేని అయ్యన్న ప్రమాణా స్వీకారం..
- రైతుల సంక్షేమమే లక్ష్యం: టీడీపీ ఇంచార్జీ రాఘువేంద్రరెడ్డి..



**కోసిగి, జూలై 26, ప్రభాతవార్త :** కోసిగి గ్రామ అర్లబండ సహకార సంఘం సొసైటిని బలోపేతం చేయడానికి కృషి చేయాలని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడి అన్నారు.. శనివారం మండల కేంద్రమైన కోసిగిలో ఉన్న సొసైటి కార్యాలయంలో సొసైటి అధ్యక్షులు నాడిగేని అయ్యన్న తొలి సంతకం చేసారు.. అనంతరం శ్రీ చౌడేశ్వరీ పాఠశాల మైదానంలో ప్రమాణా స్వీకారం మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు..టీడీపీ మండల నాయకులు జ్ఞానేష్ ఆధ్వర్యంలోజరిగిన ఈ ప్రమాణా స్వీకారోత్సవానికి టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, బీజేపి నియోజకవర్గ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, జనసేన నాయకులు లక్ష్మన్నలుముఖ్య అతిధులుగా హాజరయ్యారు.. అంతేకాక ఈ ఉత్సవంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఇంచార్జీ ఎంపీడీవో ఈశ్వరయ్యస్వామి, ఉపాధి ఎపివోఖాలీక్, సిఐ మంజునాథ్, ఎస్ఐ హనుమంతరెడ్డిలు ఆహుతులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటి అధ్యక్షులుగా అయ్యన్నతో సొసైటి సీఈవో హేమంత్ ప్రమాణాస్వీకారం చేయించారు.. అలాగే సొసైటి సభ్యులైన చిదానంద, కురువ అయ్యన్నలతో కూడా వారుప్రమాణీ స్వీకారం చేయించడం జరిగింది..ఈ సమావేశంలో ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి ప్రసంగిస్తూ..సహకార సంఘం సొసైటి ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ఈ సొసైటిని బలోపేతం చేసేందుకు అధ్యక్షులుగా ఎను ్నకున్న నాడిగేని అయ్యన్న కృషి చేయాల్సి ఉందన్నారు.. గత వైసీపీ ప్రభుత్వంసహకార సంఘాలను నిర్వీర్యం చేసిందన్నారు..సాయం కోసం సొసైటి వచ్చిన ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నారు.. ముఖ్యంగా ఈ మంత్రాలయం నియోజకవర్గంలో రాక్షసతత్వ పాలన పోగొట్టడానికి తన తమ్ముళ్ల, కుమారుడితో కలసి నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం కృషిచేస్తున్నట్లు చెప్పారు.. త్వరలో కోసిగి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని..ఇది నేను ఇచ్చే మాట కాదని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకోసిగి గురించి చెప్పిన మాట అని జనసేన నాయకులు లక్ష్మన్న అన్నారు.. అంతేకాక రానున్న స్థానిక సంస్థల ఎని ్నకలో ్ల ఐక్యమత్యంతో ఉంటూ అన్ని స్థానాలను మన మద్దతుదారులై కైవసం చేసుకునేలా కృషి చేయాలని కోరారు..ఇక బిజేపి ఇంచార్జీ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా మంచి కమిటీతో సొసైటి అభివృద్ధికి నాంది పలుకుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముత్తారెడ్డి, మాజీ జెడ్‌పిటిసిజక్కనగేని వెంకటేశ్వర్లు, కోసిగి టౌన్ అధ్యక్షులు చింతలగేని నర్సా రెడ్డి, మాణిక్యరాజు, పెండేకంటి రాముడు, అరివిల్లి వీరేష్, న్యాయవాది వీరేష్, సంజీవయ్యగారి ఈరన్న, వక్రాణి వెంకటేశులు, ఖలందర్, చూడి సురేష్, రాకేష్, పోతుల మధు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..



## పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం.

ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి



**ఆదోని జులై 26 ప్రభాతవార్త :**

పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను తిరిగి సీఎం సహాయ నిధి కింద పొందవచ్చని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద వచ్చిన రూ 5,32,485/ విలువగల చెక్కులను 15 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్య పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం మితిమీరిన ఖర్చు చేసిన వారు సీఎం సహాయ నిధి కింద తిరిగి పొందే తోకరాన్ని కూటమి ప్రభుత్వం పెట్టిందని, అందరూ సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్ అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజు గౌడ్, సదాపురం మండల అధ్యక్షుడు ఉషరాజ్, జనసేన నాయకులు విక్రమ్ నాయకర్ బిజెపి నాయకులు లక్ష్మన్న, జాఫర్ ,రాము మరికొందరు పాల్గొన్నారు

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి

- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్
- సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమ లక్ష్యాన్ని సాధించాలని పిలుపు

**ఆలూరు, జూలై26, ప్రభాతవార్త;**

టీడీపీ అధిష్టానం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని అందరూ కలిసికట్టుగా వేగవంతం చేయాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ నెలాఖరులోపు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించిన ప్రతి మండల కన్వీనర్, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ ఇన్‌చార్జిలను ఆయన అభినందించారు. ఇదే ఉత్సాహంతో మరో నాలుగు రోజుల్లో ముందడుగు వేసి కార్యక్రమాన్ని పూర్తి చేసి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమం దా ్వరా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ఇల్లాలి చదువు.. ఇంటికి వెలుగు..

**వెలుగోడు, జూలై 26,ప్రభాతవార్త :**



ఇంట్లో ఇల్లాలు చదువుకుంటే పిల్లలను చదువులో రాణించేటట్లు చేసి ఇంటికి వెలుగునిస్తుందని ఫౌజియా కరీమ్ పౌండేషన్ కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్, అలీమ్, విశ్రాంత ఉపాధ్యాయులు ఇక్బాల్, మాలిక్, నసురుల్లాఖాన్‌లు అన్నారు. శనివారం వెలుగోడు జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న ఉర్దూ మీడియం విద్యార్థులకు ఫౌజియా కరీమ్ పౌండేషన్ అధ్వర్యంలో బ్యాగ్, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ప్రారంభంలో కళాశాల కరస్పాండెంట్ రత్నస్వామి అత్మకు శాంతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఫౌజియా కరీమ్ పౌండేషన్ కార్యదర్శి అబ్దుల్ ఖుద్దూస్, సహాయ కార్యదర్శి అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ తమ తల్లి ఫౌజియా ముస్లీం మహిళ ఉన్నత చదువులకు దూరమౌతున్నారని తమ తండ్రి విశ్రాంత ఇంజనీర్ ఇన్ చీఫ్ అబ్దుల్ కరీం చెప్పడంతో అయనవ ఫౌజియా కరీమ్ పౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2011వ సంవత్సరం నుంచి వెలుగోడు, అత్మకూరు యందు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం తీసుకోని రావడం జరిగిందన్నారు. వెలుగోడు మండలంలో ఉర్దూ మీడియంలోపదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్ళడం కష్టం కావాడంతో చదువు మానేస్తున్నారని అందులో ఎక్కువగా విద్యార్థినీలు ఉండడం జరుగుతుందన్నారు. దీంతో వెలుగోడు జూనియర్ కళాశాలలో ఉర్దూ మీడియం ఏర్పాటు చేయుటకు కరస్పాండెంట్ రత్నస్వామి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. అలాగే ప్రతి పేద విద్యార్థి అర్థికభారంతో చదువును అగిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో బ్యాగ్స్, నోటు పుస్తకాలు, ఫౌజియా కరీమ్ పౌండేషన్ అధ్వర్యంలో 2011 నుంచి విద్యార్థులకు బ్యాగ్స్, నోటు పుస్తకాలు, ఉపకారవేతనాలను అందిస్తు వస్తున్నామన్నారు. అలాగే వెలుగోడు కళాశాల అధ్యాపకులు గౌరవవేతనాలు, కళాశాల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరాలు రూ. 12లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా వెలుగోడు కళాశాలలో 85 మంది విద్యార్థులకు అత్మకూరు కళాశాలలో ఉర్దూ మీడియం చదువుచున్న 50 విద్యార్థులకు బ్యాగ్స్, నోటు పుస్తకాలు శనివారం పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో ఫౌజియా కరీమ్ పౌండేషన్ అధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ , మెడికల్ క్యాంపు ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిగమించి తల్లిదండ్రులకు, చదువుచెప్పిన గురువులకు, కళాశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకొని రావాలన్నారు. ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో మెలిగి ఇతరులకు అదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీర్ అహమ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై ఉద్యమాలకు సిద్ధంకండి

**నందికొట్కూరు,జూలై 26,ప్రభాతవార్త:**



నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఐ పార్టీ ఉద్యమాలకు సిద్ధం కావాలని నాయకులకు, కార్యకర్తలకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపు నిచ్చారు. శనివారం రెండవ మహాసభ సిపిఐ పట్టణ కార్యదర్శి శ్రీనువాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.స్థానిక ఆర్టీ కార్యాలయ నుండి భారీ ర్యాలీతో పటేల్ సెంటర్ చేరుకొని మహాసభ ప్రపారంభ సూచికగా సిపిఐ జెండాను ఎగురవేశారు. అనంతరం సీనియర్ నాయకులు వి.రఘురాంమూర్తి అధ్యక్షతన జరిగిన మహాసభలో జిల్లా కార్యదర్శి మాట్లాడుతు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను కలుపుతు శాశ్వత ప్రాతిపదికన కృష్ణానది సరిహద్దుల్లో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సాగునీరు త్రాగునీరు అంధించాలని, శ్రీశైలం నీటిమునక 98జీవో భాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి, మిడుతూరు ఎత్తిపోతల పథకం, అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు చ నందికొట్కూరులోని 30 పడకల ఆస్పత్రి నుండి 100 పడకలు పెంపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మహిళ సంఘం జిల్లా కార్యదర్శి రజితమ్మ,శ్రామిక మహిళాపురం జిల్లా నాయకులు దానమ్మ, సీనియర్ నాయకులు రాముడు,సుంకన్న,వీరస్వామి, శ్రీనువాసులు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ చెరువు కట్ట వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలి

**దేవనకొండ, జూలై26, ప్రభాతవార్త;**



దేవనకొండ చెరువు కట్ట వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని జనసేన నాయకులు, రిటైర్డ్ హెచ్ఎం ఉచ్చీరప్ప, మాజీ సైనికులు బి.రామాంజనేయులు, ఆర్ట్స్ రాజు, గ్రామస్తులు అన్నారు. ఈ మేరకు శనివారం వారు రోడ్డు మరియు భవనాల అధికారులు, ఈఈ, డీఈలను కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వర్టు లేకపోవడంతో చెరువులో నుంచి నీరు పారడం వల్ల పాచి పట్టి రోడ్డుపై జారి పడుతున్నామన్నారు. దీంతో ప్రయాణికులు ప్రమాదాలబారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా రెండో అదనపు జడ్జి

**- ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి - లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తాం - జడ్జి పి.జె.సుధ**

**ఆదోనిలీగల్, జూలై26, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని సబ్ జైలును శనివారం జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ సందర్శించారు. ఖైదీల వివరాలను, వారికి అందుతున్న సేవలపై జైలు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ రవిని అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు ఉచిత న్యాయసేవల గురించి వివరించారు. ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. క్షణికావేశంలో జైలుకు వచ్చి ఉంటారని, ఇకనైనా మంచి నడవడికను నడుచుకోవాలన్నారు. అనంతరం ఖైదీల హాజరు పట్టికను పరిశీలించారు. ఖైదీలకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత మండల న్యాయ సేవాధికార సంస్థ వారిని సంప్రదించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి తరపున ఉచిత న్యాయవాదిని నియమిస్తామని చెప్పారు. జడ్జి వెంట హెడ్ వార్డర్, లీగల్ ఎయిడ్ సి.ఆనంద్, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఏఎన్ఎంలకు సన్మానం

**దేవనకొండ, జూలై26, ప్రభాతవార్త;**



దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తూ సాధారణ బదిలీఅల్లో కరివేములలో పనిచేస్తున్న ఎం.హేమలత గొనెగండ్ల పీహెచ్‌సీలోని బైలుప్పలుకు, కుంకనూరులో పనిచేస్తున్న సరస్వతి గూడూరు పీహెచ్‌సీలోని చనుగొండ్లకు, నేలతలమరిలో పనిచేస్తున్న సరోజ కల్లూరు పీహెచ్‌సీలోని బస్తిపాడుకు, మాచాపురంలో పనిచేస్తున్న రాజేశ్వరి పుచ్చకాయలమాడ పీహెచ్‌సీ పరిధిలోని చిన్నహుల్తి, పల్లెదొడ్డిలో పనిచేస్తున్న శివమ్మ పుచ్చకాయలమాడ పీహెచ్‌సీలోని కోతిరాళ్లకు, నెల్లిబండలో పనిచేస్తున్న సుజాత పులికొండకు, జిల్లెడబుడకలలో పనిచేస్తున్న శేఖమ్మ గొనెగండ్ల పీహెచ్‌సీలోని ఐరన్ ఏసెంటర్‌కు అలారుదిన్నెలో పనిచేస్తున్న వీరమ్మ కల్లుదేవకుంట పీహెచ్‌సీలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు బదిలీ అయిన వారికి స్థానిక వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పూలమాలలు వేసి సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. ఎక్కడ పనిచేసిన బాధ్యతాయుతంగా పని చేయాలని, ప్రజలకు సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు కళ్యాణ్, మెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ రంగస్వామి, ఆరోగ్య వైద్యబోధకులు జయలక్ష్మి, సూపర్‌వైజర్ శ్రీధర , ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం - టీడీపీ నాయకులు**

**కౌతాళంరూరల్, జూలై26, ప్రభాతవార్త;**



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయయని, కూటమి ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని టీడీపీ సీనియర్ నాయకులు అడివప్పగౌడ్, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం మండలం లోని కౌతాళం, ఆయా గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు.వారు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, సీఎం చంద్రబాబునాయుడి ప్రభుత్వ పాలన ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పథకం ద్వారా పింఛన్లను పెంచడం జరిగిందన్నారు. దీపం పథకం ద్వారా రూ.2601 బడ్జెట్‌తో యేడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించారన్నారు. 204 అన్నా క్యాంటీన్లను పున: ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు ఉపయోగ పడుతున్నాన్నారు. మెగా డీయస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి దిగ్విజయంగా పరీక్షలు పూర్తి చేసిందన్నారు. తల్లికి వందనం పథకంతో పేద విద్యార్థులందరూ లబ్ధి పొందారన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తాడన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయనున్నదని తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు చిన్నసిద్ధయ్య, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జులు అడివప్ప, పట్టాబి, రామలింగ, చంద్రన్న, భూషణ్‌గౌడ్, రామన్నగౌడ్, లక్కే గోవిందు, గోపాల్, మహదేవ, ఈరన్న, పక్కిరయ్య, చూడి సురేష్, రమేష్, రేనప్ప, కాత్రికి ఈరన్న, గ్రామ నాయకులు కురువ నాగేష్, వడ్డే చిన్నప్ప, చాకలి హనుమంతు, వెంకటేష్, పక్కిరప్ప, వేనప్ప, ఈడిగ హనుమంతు, గుండా సింగ్, భీమన్న, సోము, వీరేష్, మహీంద్రగౌడ్, గద్వాల ప్రకాష్, ఖాదర్‌బాషా, సాగర్, కేశవ్, సురేష్‌స్వామి, రాజశేఖర్, చిన్న, రాజు, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండ్ల తోటలు పెంపకానికి ప్రోత్సాహం

**తుగ్గలి,జూలై 26,ప్రభాతవార్త:**



పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు చిన్న సన్న కారురైతులకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుందని మామిళ్ళకుంట గ్రామానికి చెందిన రైతు సంఘాల ఎల్లప్పయాదవ్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మామిళ్ళకుంట గ్రామానికి చెందిన రైతు ఎల్లప్ప తన పొలంలో గుంతలు తీసి మామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసి చిన్న సన్న కారు రైతులకు ఉపాధి హామీ పథకం కింద పండ్ల మొక్కలు, పెంచుకునేందుకు పెట్టుబడి సహాయంగా ప్రభుత్వమే అందజేసి రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ఇంటి వద్దకే రేషన్..

**- వృద్ధులకు రేషన్ పంపిణీ చేసిన డీలర్**

**ఆలూరు, జూలై26, ప్రభాతవార్త ;**



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెలా చివరి వారంలో వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించేలా చర్యలు చేపట్టిందని డీలర్, ఆలూరు టీడీపీ నాయకుడు చెన్నంగి హనుమప్ప తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన తన రేషన్‌షాపు పరిధిలోని వృద్ధులకు, వికలాంగ కార్డుదారుల వద్దకు వెళ్లి వేలిముద్రలు వేయించి రేషన్ పంపిణీకి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వార్డు పరిధిలోని వృద్ధులు, దివ్యాంగులకు తాను ఎల్లప్పుడూ అందూటులో ఉండి సకాలంలో రేషన్ పంపిణీ చేస్తానని తెలిపారు. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

# మానవతనిలయానికి.. మానవత్వం చాటుకున్న ఆకుల సలాం బాష

**: వృద్ధాశ్రమానికి 4ప్యాకెట్లు సన్న బియ్యం పంపిణీ : మానవత ధృపదంతో వృద్ధులకు సహాయం చేయడంపై హర్షం : నిర్వహకులు యుగంధర్ ఆధ్వర ్యంలో బియ్యం ప్యాకెట్లు అందజేత : నేను సంపాదించిన రూపాయిలో పేదవారికి ఆర్థిక సహాయం చేయడమే ఆశయం : త్వరలో జరగబోయో మున్సిపల్ ఎన్నికలో చైర్మన్ బరిలో నిలుస్తా**

**ఆత్మకూరు,జూలై26,ప్రభాతవార్త:**



మూడు పూటల ఆకలి తీర్చి వృద్ధులకు నేను ఉన్నానంటూ భరోసా కల్పించి ఏ చిన్న సహాయం చేయాలనే నాకు చెప్పండి అంటూ ముందుకు వెళ్తూ మానవత నిలయానికి మానవత్వం చాటుకున్న ఆకుల సలాం బాష శనివారం మండల పరిధిలోని ఎస్సార్‌బిసి కాలనీలో వృద్ధాశ్రమానికి 4 ప్యాకెట్లు సన్నబియ్యం మానవత నిలయం నిర్వహకులు యుగందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల సలాంబాష మాట్లాడుతూ త్వరలో జరగబోయో ఆత్మకూరు మున్సిపల్ ఎన్నికలో చైర్మన్ బరిలో నిలిచే విదంగా సిద్ధమవుతున్నారని తెలియజేశారు. పేదవారికి సహాయం చేసిన్నప్పుడు తమలో మానవత్వం ఉంటుందని గుర్తు చేశారు. వృద్ధాశ్రమంలో ఆకలితో అలమటించకుండా వారికి కడుపునిండా మూడు పూటల అన్నం పెడుతున్న యుగందర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దాతల సహకారంతో వృద్ధులకు ఆకలి తీర్చడం హర్శించదగ విషయమన్నారు. ప్రస్తుతం వృద్ధాశ్రమానికి ఉచితంగా దాతగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉంటానని వివరించారు. మున్సిపాలిటి ఎన్నికలు మార్చి 2026లో జరగబోతున్న సందర్భంగా చైర్మన్ బరిలో నిలిచే విదంగా రాజకీయాలలో అవకాశం వస్తే ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటానని వివరించారు. మానవత ధృపదంలో సమాజంలో ప్రతి ఒక్కరు తమ దగ్గర ఉన్నదాంట్లో వృద్ధులకు సహాయం చేస్తే వారి ఆశీస్సులతోనే ప్రత్యేక గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరివేన సౌందరాజు, మాబాష, ఫిరోజ్, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**ఆస్పరి, జూలై 26, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే అభివృద్ధి సాధ్యమని బసవనూరు ఎంపిటీసి ప్రభావతమ్మ తెలిపారు. శనివారం మండల పరిధిలోని బసవనూరు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కొంక మధు, ఎన్.ఎస్.ఎస్ తాలూకా నాయకులు సిద్దు మాట్లాడుతు సి.ఎం.చంద్రబాబు అధికారం చేట్టాక సంక్షేమ పథకాలను ప్రజలకు అంధిస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటు అభివృద్ధి వైఉ బాటలు వేస్తున్నారని తెలిపారు. ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాల్లో దాదాఉరూ.4.500 కోట్లు వెచ్చించి ప్రజల రహదారుల సౌకర్యం కొరకు సీఈసీ రోడ్లు రైతులకు గోకులం షెడ్లు మంజూరు చేశారన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రపభుత్వ పథకాల గురించి కరపత్రాలను అందజేశారు. టిడిపి నాయకులు యుగంధర్, ఐ.టిడిపి నాయకుడు రామాంజనేయులు, కిష్టప్ప, సుంకన్న, నరసన్న పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బాడ్జీలతో నిరసన

**నందికొట్కూరు,జూలై 26,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఏపిఎస్‌ఆర్టీసీకి సంభంధించిన స్థలాల(భూమి)పై ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ఆర్టీసీ ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. శనివారం ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నందికొట్కూరు ఆర్టీసీ డిపోలో వై.డి.రామస్వామి, పి.సుధాకర్, జి.వి.రత్నం, ఎస్.ఎం.వలి డిపో సెక్రటరీఈ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎన్నో ఏళ్ళుగా ఆర్టీసీ అభివృద్ధికి కోసం త్రి డిపోలో భూములు ఉన్నాయని వాటిపై అవలంభిస్తున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తేన్నామని వారు తెలిపారు. ఎస్.ఏ.సలాం, ఎస్.పి.దాస్, జి.వి.ఆర్.కుమార్, గురుస్వామి పాల్గొన్నారు..

# ఏడాది పాలనలో సంక్షేమం, అభివృద్ధి శూన్యం..

**-శ్రీశైల నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి**

**బండిఆత్మకూరు, జూలై 26, ప్రభాతవార్తః**



కూటమి ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం శూన్యమని వైఎస్సార్‌సీపీ శ్రీశైల నియోజకవర్గ సమన్వకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి అన్నారు. బాబు ష్యూరిటి మోసం గ్యారెంటి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అదేశాల మేరకు మండలంలోని సంతజూటూరు గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామానికి వచ్చిన శిల్పా భువనేశ్వర్‌రెడ్డిని గ్రామ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాది కూటమి పాలన పర్తిగా విఫలం చెందిందన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ప్రజలను విస్మరించడం మోసం కాదా అని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలుచెస్తామని చెప్పారు కదా ఎక్కడ చేశారని ప్రశ్నించారు. హామిలు అమలుచేయడంలో కూటమి ప్రభుత్వ పూర్తిగా విఫలమయిందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలు గమనించాలని వాటిని గుర్తుచేస్తు వైసీపీ విడుదల చేసిన క్యూఆర్‌కోడ్‌ను ప్రజలతో స్కాన్‌చేసి కూటమి ప్రభుత్వం చేసినమోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మహిళలను, రైతులను, విద్యార్థులను అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. జగన్ అంటే ప్రజలకు ఎంతో నమ్మకం అని చంద్రబాబు అంటే మోసమని ఏడాది పాలనలో బయటపడిందన్నారు. అమ్మఒడి పేరుమార్చి తల్లికి వందనం అందిస్తున్నారని ఈపథకం తీసుకువచ్చిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, వైసీపీ నాయకులు కొంగిస శివశంకర్, భూమా రఘునాథ్‌రెడ్డి, ఆశోకొరెడ్డి, దేకిరెడ్డి కృష్ణారెడ్డి, ముమ్మడి శ్రీనివాసరెడ్డి, శంకర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం

**- బీజేపీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్‌కుమార్**

**దేవనకొండ, జూలై26, ప్రభాతవార్త;**



బీజేపీ ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఈనెల 29వ తేదీన కర్నూలు జిల్లాకు రానున్నారని, ఆయన పర్యటనను విజయ వంతం చేద్దామని బీజేపీ మండల అధ్యక్షులు బొల్లెద్దుల కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బలోపేతం చేసే దిశగా రాష్ట్ర అధ్యక్షులుగా జిల్లాల పర్యటన చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ సీనియర్ నాయులు జంగం వీరయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రంగస్వామి, మండల ఉపాధ్యక్షులు ఉసేని, మండల నాయకులు పల్లెదొడ్డి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శమిత్ర మండలి ఆధ్వర్యంలో పాఠశాలకు ఫర్నీచర్ అందజేత

**- స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివి - ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మీకాంత్**

**మంత్రాలయం, జూలై26, ప్రభాతవార్త;**



ఆదర్శ మిత్రమండలి ఆధ్వర్యంలో మంత్రాలయం మండలంలోని విద్యానగర్ గ్రామంలోని ఎస్ఎంకేవీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శనివారం ఫర్నీచర్ అందజేశారు. విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం లక్ష్మీకాంత్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు సైతం తమవంతు కృషి చేసినప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్ బాగుపడుతుందన్నారు. స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని రాణిస్తారన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ మిత్ర మండలి సభ్యులు శ్రీవాణి, అనంతప్రసాద్, రవిప్రకాష్, శ్యామ్, ఉమాశంకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూక్ష్మ నీటి సాగు ఫథకంను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గోనెగండ్ల, జూలై 26, ప్రభాతవార్త :**



జిల్లాలోని రైతులు సూక్ష్మ నీటి సాగు పథకంను సద్వినియోగం చేసుకొని పంటలు అధికంగా పండించుకోవాలని సూక్ష్మ నీటి సాగు పథకం జిల్లా సంచాలకు శ్రీనివాసులు అన్నారు.శనివారం మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో సూక్ష్మ నీటి సాగు పథకం జిల్లా సంచాలకు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆఫ్టర్ సేల్ సర్వీస్ క్యాంప్‌ను డ్రిప్ రైతు రాంప్రసాద్‌రెడ్డి పొలంలో డ్రిప్ పైపుల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు డ్రిప్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 2025-26 సంవత్సరంనకు గాను డ్రిప్ మరియూ స్పింక్లర్‌లను యూనిట్ ద్వార రైతులు పంటలను సాగు చేసుకోవాలని కర్నూలు జిల్లాలో 7000 హెక్టార్‌లలో సాగు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిదని తెలిపారు.అందుకు గాను ప్రభుత్వం రాయితీ రూపంలో ఇస్తుందని ఐదు ఎకరాల లోపు ఉన్న ఎస్సీ,ఎస్టీ రైతులకు 100 శాతం రాయితీపై ఇస్తుందని,ఐదు ఎకరాల నుంచి 10ఎకరాల పై పడిన అన్ని వర్గాల రైతులకు 90 శాతం రాయితీ ఇస్తుందన అలాగే పది ఎకరాల పై బడిన రైతులకు అన్ని వర్గాల రైతులకు 50 శాతం రాయితీ ఇస్తుందని తెలిపారు.ఆసక్తి గల రైతులు తమ సమీప రైతుసేవా కేంద్రాలలో తమ పేరును రిజిస్టర్ చేసుకోవాలన్నారు.రైతులు తమ వాటను చెల్లించిన వెంటనే డ్రిప్,స్పింక్లర్‌లు సరఫరా చేయడం జురుగుతుందన్నారు.పరికరాలను తీసుకువెళ్లేటప్పుడు అన్నిటి తనిఖీ చేసుకోవాలని సూచించారు.నీటిలో కరిగే ఎరువులను డ్రిప్ ద్వార పంపడం వల్ల రైతులకు కూలీల ఖర్చు మిగులుతుందని ఎమైనా సందేహాలు ఉంటే సమీపంలోని ఉద్యనవనశాఖ అధికారిని కలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐ ఇంజనీర్ విజయ్‌కుమార్, స్కిప్పర్ ఎంఐ కంపెనీ ప్రతినిధి సుబ్బయ్య,రైతులు పాల్గొన్నారు.

# సంపన్న కుటుంబీకులు పేదకుటుంబీకులను దత్తత తీసుకోవాలి

**గోనెగండ్ల, జూలై 26, ప్రభాతవార్త :**



ప్రతి గ్రామంలో సంపన్న కుటుంబీకులు పేదకుటుంబీకులను దత్తత తీసుకొని వారి అభివృద్ధికి పాటు పడాలని ఈవొఆర్‌డీ అనంతశయన, మేజర్ గ్రామ సర్పంచ్ హైమావతి, కార్యదర్శి సతీష్ కోరారు. శనివారం వారు గోనెగండ్ల గ్రామ పంచాయితీ కార్యాలయం నందు పీ4 సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవోఆర్‌డీ మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలోని గ్రామాలలో 1836 కుటుంబాలు పేదరిక కుటుంబాలుగా ప్రభుత్వం గుర్తించిందని అలాగే మండల కేంద్రమైన గోనెగండ్లలో 644 కుటుంబాలను పేదరిక కుటుంబాలుగా గుర్తించినట్లు ఆయన తెలిపారు.వీరిని సంపన్నకుమార్ వారు పేదరిక కుటుంబాల వారిని దత్తత తీసుకొని వారికి ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు కల్పించాలని అలాగే వ్యక్తి గతంగా కూడా సహకారం అందించాలని కోరారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఉద్యోగస్తుడు ఒక పేద కుటుంబాన్ని దత్తత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌ఫెక్టర్ మలాంగ్, సుభాన్, అనిల్ పాల్గొన్నారు.

# ఈరన్నస్వామివారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం అందజేత

**కౌతాళం, జూలై26, ప్రభాతవార్త;**



ప్రసిద్ధ గాంచిన ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయంలో స్వామివారి శాశ్వత నిత్యాన్నదానానికి శనివారం కర్నూలుకు చెందిన భక్తుడు వీరయ్య ఆచారి వారి కుటుంబ సభ్యులు ర.63 వేలు విరాళంగా చెల్లించారు.వారికి దేవస్థానం వారు స్వామివారి శేష వస్త్రములు, పూలమాలలతో సత్కరించి, బాండు, లడ్డు ప్రసాదాలను అందించారు. భక్తుడు వీరయ్య ఆచారి మాట్లాడుతూ స్వామివారి ఆలయ అభివృద్ధికి కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది ఉన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**ఆదోనిటౌన్, జూలై26, ప్రభాతవార్త;**



రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జిల్లా, డివిజన్, మండలకేంద్రాల్లో నిర్వహించే ఆందోళనలకు సంబంధించిన వాల్ పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం-2020 రద్దు, పాఠశాలల విలీనం నిలిపివేత, మూసివేసిన పాఠశాలల పున:ప్రారంభం, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ నియంత్రణ, డిగ్రీలో సింగిల్ మేజర్ ఇంటర్న్‌షిప్, సిమిస్టర్ విధానాల రద్దు తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. నాయకులు రాజేష్‌స్వామి, సమర్థ, హర్ష, కార్తీక్, రవి, మధు పాల్గొన్నారు.

# వాసాపురం వెంకటేశ్వరస్వామికి ఘనమైన పూజలు

**రుద్రవరం, జూలై 26, ప్రభాతవార్తః**

మండల కేంద్రం రుద్రవరం, అప్పనపల్లె ప్రధాన రహదారి సమీపంలో వెలసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామికి శనివారం ఘనమైన పూజలు నిర్వహించారు. ఆలయప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ ఆధ్వర్యంలో దీప ధూప నైవేద్యాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయాన్నే పలు ప్రాంతాల నుంచి, పలు జిల్లాల నుంచి వచ్చిన భక్తులు వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పూజా కార్య క్రమాలకు హాజరయిన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలను అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు.

# పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన

**చాగలమర్రి, జూలై 26, ప్రభాతవార్తః**



మండల కేంద్రమైన చాగలమర్రిలోని వివిధ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆళ్లగడ్డ ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ అదేశాల మేరకు మండల సూపర్‌వైజర్ సుశీల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్యపై శనివారం పిల్లలు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ నవసేతన నూతన విద్యావిధానం ద్వారా 0 నుంచి 3 సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. పూర్వ ప్రాథమిక విద్యపై తల్లులకు అవగాహన కల్పిస్తు పిల్లలకు ప్రేరణ కల్పించడం జరుగుతుందన్నారు. పిల్లలచే ప్రీస్కూల్‌యాక్టివిటిస్ మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మైమున్, చంద్రకళ, హసినా, వహిద, సుజాత, వివిధ అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

# కలుపు నివారణ మందు పిచికారి చేస్తే పంటే నాశనమయింది

**కొత్తపల్లె, జూలై 26, ప్రభాతవార్తః**

మొక్కజొన్న పంటలో కలుపు నివారణ కోసం మందు పిచికారి చేస్తే పంట మొత్తం నాశనమయిందని మండల పరిధిలోని పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి అనే రైతు అందోళన చెందుతున్నారు. ఐదు ఎకరాల్లో సాగుచేసిన 55 రోజుల వయసు గల మొక్క జొన్న పంటలో కలుపునివారించేందుకు ఆత్మకూరులోని ఓ దుకాణంలో మందు తెచ్చి పిచికారి చేస్తే కలుపుచావకుండా పంట మొత్తం చచ్చిపోయిందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట సాగుకోసం ఖర్చుచేసి లక్షరూపాయలు నష్టం వచ్చిందని అవేదన చెందారు. దుకాణాదారుల నిర్లక్ష్యంతోనే పంట నాశనమయిందని వ్యవసాయ అధికారులను, దుకాణాదారులను సంప్రదించినా పట్టించుకోవడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని రైతు కోరారు.

# బాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టండి..

– ఎంపీ అవినాష్‌రెడ్డి



**చాగలమర్రి, జూలై 26, ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించి మోసం చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకోవాలని కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డి సూచించారు. శనివారం చాగలమర్రి సమీపంలో ఇడమడక వద్ద హైవేలో ఉన్న శ్రీకాంత్ దాబాను అధికారులు కూల్చివేయడంతో ఎంపీ అవినాష్‌రెడ్డి, మైదుకూరు మాజీ శాసన సభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డిలు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు ప్రోద్బలంతోనే అధికారులు కూల్చిన వేసినట్లు పేర్కొన్నారు. ఎక్కడెక్కడ వైసీపీ నాయకులు బతుకుదెరువుపై టిడిపి నాయకులు అధికారులతో కలిసి చేస్తున్న దాడులు కలిచివేస్తున్నాయి. నాయకులకు కార్యకర్తలకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. అనంతరం చాగలమర్రికి చెందిన వైసీపీ రాష్ట్రసేవాదల్ కార్యదర్శి చుండురు వెంకటరమణ, నాయకులు గుర్రప్ప, సర్పంచ్ దస్తగిరి వేణు గోపాల్, బ్రహ్మం మర్యాదపూర్వకంగా ఎంపీ అవినాష్‌రెడ్డిని కలిశారు. అలాగే ఆళ్లగడ్డ నియోజకవర్గ కూటమి పాలన విధానాన్ని ఆయన అడిగి తెలుసుకున్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను మోసం చేయడం తగదన్నారు. మండల కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వం ప్రజలకు చేసే వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లి అధికారంలోకి వచ్చేంతవరకు ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు నవరతాన్నలతో పాటు ఇచ్చిన, ఇవ్వని హామిలను కూడ నెరవేర్చడం జరిగిందన్నారు. మోసంతో చేజిక్కించుకున్న ప్రజలకు మేలు చేసి అభివృద్ధి పరచాలే తప్ప హింసించడం తగదన్నారు. కార్యకర్తలు నాయకులు ఏవరు అధైర్యపడవద్దని రాబోయేది వైసీపీ ప్రభుత్వమే అని తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటిసి మేర్వ కృష్ణయ్య, మాజీ ప్రభుత్వ రైతు సలహాదారుడు ఇరిగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నారాయణపల్లె సర్పంచ్ రామ మునిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, దస్తగిరి, రఫీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 76కుటుంబాలను దత్తత తీసుకున్న కౌన్సిలర్

**ఆదోని, జులై 26, ప్రభాతవార్త :**



మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ కాలనీలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిఫోర్ కార్యక్రమాన్ని సచివాలయంలో వార్డు ప్రజలతో కలిసి సచివాలయం అడ్మిన్ నాగబాబు అధ్యక్షతన నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. లలితమ్మ మాట్లాడుతూ మా 35వ వార్డులో 106 కుటుంబాలు బంగారు కుటుంబాలు ఉన్నట్లు ప్రభుత్వ సర్వేలు గుర్తించడం జరిగిందని అందులో మా సచివాలయ సిబ్బంది మరియు పరుశురాం అనే బిజెపి నాయకులు కలిసి 28 కుటుంబాలను దత్తత తీసుకున్నారని మిగిలిన 78కుటుంబాలను కౌన్సిలర్ లలితమ్మ దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. 78 కుటుంబాలకు సంభందిచి అత్యవసర సమస్యలు ఏమున్నాయో ప్రతి ఇంటికి వెళ్ళి తెలుసుకుంటానని, వారి సమస్యల పరిష్కారానికి నేను తప్పకుండా కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఆదోని నియోజకవర్గములో బాధ్యత గల ప్రతి పౌరుడు ఒకటి రెండు కుటుంబాలను దత్తత తీసుకుని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు అండగా నిలబడాలని కౌన్సిలర్ లలితమ్మ పిలుపునిచ్చారు. సచివాలయ సిబ్బంది గౌసియా, అపర్ణ, రాజేశ్వరి, హైమవతి, శ్రీనివాసులు, ప్రశాంత్, ఖాజాబీ, హరిప్రసాద్, బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ, పరుశురాం, స్వయం ప్రభ, యశోద మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## టిబి వ్యాధిపై నిర్లక్ష్యం తగదు

**చాగలమర్రి, జూలై 26, ప్రభాతవార్త :**



ప్రజలు టీబీ వ్యాధిపై నిర్లక్ష్యం చేయకండా తగు జాగ్రత్తలు పాటించాలని హెల్త్ సూపర్‌వైజర్ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని బ్రహ్మణపల్లె గ్రామంలో టీబీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అగి అగి జ్వరం వచ్చినా గల్లపడడం, అకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే గల్లపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ ఉన్నట్లయితే అరు నెలల కోర్సుతో పాటు ఉచితంగా మందులను అందజేయడం జరుగుతుందన్నారు. షుగర్ ఉన్నవారు దూమపానం, అల్కహాల్, కుటుంబంలో ముందే టిబి ఉన్నవారికి వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఉశేన్, ఎఎన్ఎం నరసమ్మ, ఆశా విజయలక్ష్మీ పాల్గొన్నారు.

## స్మార్ట్‌మీటర్లను బిగించడానికి సిబ్బంది వస్తే అడ్డుకొండి

– జిల్లా సిపిఎం కార్యదర్శి రమేష్ కుమార్ పిలుపు

**పగిడ్యాల, జూలై 26,ప్రభాతవార్త :**



ఇండ్లకు ఉన్న విద్యుత్ మీటర్లను తొలగించి అదాని కంపెనీకి చెందిన స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తున్న సిబ్బందిని అడ్డుకోవాలనీ నంద్యాల జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ పిలుపు నిచ్చారు. శనివారం పగిడ్యాల మండలం బీరవోలులో సిపిఎం మండల కమిటీ సభ్యుల సమావేశము నిర్వహించారు. గంధం ఉశేనమ్మ అధ్యక్షన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు యం.నాగేశ్వరావు మాట్లాడుతూ ఇండ్లకు విద్యుత్ మీటర్లను తొలగించి అదానికి చెందిన స్మార్ట్‌మీటర్లను బిగించడం విద్దూరమన్నారు. అదానికి ఆదాయాన్ని చేకూర్చేందుకు గాను ఉన్నమీటర్లను తొలగించి విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి విద్యుత్ వినియోగదారులపై మోయలేని పెనుభారం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఐక్యమత్యంతో స్మార్ట్‌మీటర్లు బిగించడానికి వచ్చిన సిబ్బందిని అడ్డుకోవాలనీ మీకు అన్ని విదాల అండగా వుంటామన్నారు. కేంద్ర,రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకోవలసిన అవసరం ఎంతైనావుందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి రెండు నెలలు కావస్తున్నా నేటికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలుచేయడంలో మ్రాతం శూన్యమన్నారు. రైతుల సంక్షేమమే తమ లక్ష్యమని నిత్యం ప్రకటనలు గుప్పిస్తున్న కూటమి ప్రభుత్వం రైతులకు అందజేయవలసిన సుఖీభవ పథకం అమలు చేయడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. మాటలకు ఆచరణ ఏమాత్రం పొంతనలేదనీ ఆరోపించారు. సూఫర్ సిక్స్‌పథకంలో ఆడబిడ్డ నిది, అనే పథకంలో ప్రతి మహిళలకు నెలకు రూ. 1500లు ఇస్తామన్నహామీ అమలు చేయడంలో తాస్సారం చేస్తుందనీ, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనీ నంద్యాల జిల్లా సిపిఎం కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్,ఈశ్వరమ్మ, తిక్కస్వామి, బాబు, మద్దమ్మ, పాల్గొన్నారు.

## విద్యుత్ స్మార్టు మీటర్ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఐ ధర్నా

**కోడుమూరు,జులై 26, ప్రభాతవార్త :**



విద్యుత్ స్మార్టు మీటర్ల ఏర్పాటు విధానాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ శనివారం స్థానిక ఎపి ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అనుబంధ సంస్థల ప్రతినిధులు కూటమి ప్రభుత్వం తలపెట్టుతున్న స్మార్టు మీటర్ల విధానాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ప్రజలపై విద్యుత్ స్మార్టు మీటర్ల ఏర్పాటు వల్ల అదనపు భారం పడుతోందని, అందుకే ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు అదనపు భారం మోపేందుకు ప్రయత్నిస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అనంతరం జరిగిన ధర్నానుద్ధేశించి సిపిఐ పార్టీ నాయకులు రాజు, ఎం.రాముడు, శేషుకుమార్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారం మోపుతోందన్నారు. అంతే గాక సర్దుబాటు చార్జీలంటూ ఎడపెడాల్లేకుండా విద్యుత్ చార్జీలను పెంచుతోందన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ జీఎస్టీ పేరుతో లక్షలాధి కోట్ల రూపాయలను వసూలు చేస్తున్నా ఆ దిశగా పాలనా పరంగా అభివృద్ధిని సాధించలేక పోతున్నారన్నారు. దేశ వ్యాప్తంగా కార్పోరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని విమర్శించారు. విద్యుత్ స్మార్టు విధానాన్ని తక్షణమే రద్దు చేయకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఐ నాయకులు దూళ్ల భాస్కర్, వెంకటస్వామి, ఏడుకొండలు, నాయుడు, కోటకొండ మద్దిలేటి, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కంటి వైద్యశాలలో అత్యా ఆధునిక పరికరము తో కంట్టి పరీక్షలు

**ఎమ్మిగనూరు రూరల్, జులై 26, ప్రభాతవార్త :**



శ్రీ వెంకటేశ్వర కంట్టి వైద్యశాల లో అత్యా ఆధునిక పరికరము తో కంట్టి పరీక్షలు చూడబడును కాబట్టి గ్రామీనా, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని డాక్టర్ నాగావంశీ కృష్ణ తెలియజేశారు. శనివారం డాక్టర్ నాగావంశీ కృష్ణ విలేకరుల సమావేశములో మాట్లాడుతూ ప్రపంచంలో నే అత్యుత్తమ ఫాకో (లేజర్) మెషిన్ ల లో ఒకటి అయిన అడ్వాన్స్ ఆల్కన్ లేజియన్ ( అమెరికన్ లేజర్) మెషిన్ ను డాక్టర్ నాగవంశీ కృష్ణ పట్టణము లోని వివర్స్ కాలనీ లో ఆంజనేయస్వామి దేవాలయము ప్రక్కన శ్రీ వెంకటేశ్వర కంట్టి హాస్పిటల్ నందు ప్రారంభించారు. ఇది వరకు ఉన్న అన్నీ మెషిన్ ల కంటె అత్యాదునిత ప్రమాణాలతో కూడిన అడ్వాన్స్ లేజర్ మెషిన్ ను ఇప్పుడు మన ఎమ్మిగనూరు లో ప్రజల కి అందుబాటు లోకి తీసుకోనివచ్చమని డాక్టర్ తెలియజేసారు. ఈ మెషిన్ ప్రత్యేకతలు చాలా ఎక్కువ గా ముదిరిన కంటి శుక్లం లను మరియు ఇతర కష్టతరమైన ఆపరేషన్ లను చాలా సున్నితం గా పేషెంట్ లకు ఇబ్బంది లేకుండా ఆపరేషన్ లు చేయవచ్చును. ఇక పై ఇంకా సున్నితం గా సూది లేకుండా, బ్లేడ్ లేకుండా, రక్తం చుక్క లేకుండా, కుట్టు మరియు కట్టు లేకుండా ఆపరేషన్ లు చేయవచ్చును బీపీ, షుగర్(డయాబెటిస్ ) పేషెంట్ లకు చాల సులభం గా నాణ్యమైన ఆపరేషన్ లు చేయబడను కాబట్టి అతి తక్కువ ధరలలో నే కష్టతరమైనా కంటి ఆపరేషన్ లు చేయబడును గ్రామ, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిచాకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమములో శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చిప్పగిరిలో మండలంలో టిడిపి బైక్ ర్యాలీ

: బలహీన వర్గాల అభివృద్ధి ముఖ్యమంత్రి ధ్యేయం ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

**చిప్పగిరి, జులై, 26, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన చిప్పగిరిలో నేమకల్లు బస్టాండు నుండి, చిప్పగిరి మీదుగా బంటనహాళ్ వరకు టిడిపి మాజీ జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు ఏరూరు మీనాక్షినాయుడు, మండల కన్వీనర్ నేమకల్లు లాయర్ షేక్షావలి, ఆధ్వర్యంలో దాదాపు 300 మంది బైకులతో పెద్ద ఎత్తున శనివారం ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు, పూల నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరకాలం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంతో గ్రామాల్లోకి ప్రజల వద్దకు ప్రజల ఇంటి ముందుకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ వివరిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా ఏ ఇంటికి వెళ్లిన తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ముఖ్యమంత్రి డబ్బులు జమ చేసి బడుగు బలహీన పేద విద్యార్థుల చదువులకు చేయూతని అందించాలని ఆ కుటుంబ తల్లులు వర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆనందం వెలుగుతున్నట్లు వారు పేర్కొన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ఉచిత గ్యాస్, ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వంటి పథకాలు ఒకటిగా అమలు చేస్తున్నాడని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాలలో టిడిపి నాయకుల మధ్య ఒకరికొకరు విభేదాలు మానే ఐకమత్యంతో పార్టీ ప్రయోజనాల కోసం పార్టీ కోసం పనిచేయాలని సూచిస్తున్నట్లు తెలియజేశారు. కుందన్ గుర్తి సర్పంచ్ పురుషోత్తం, పంటన హాల్ సర్పంచ్ సుశీలమ్మ, ఏరూరు సీనియర్ నాయకులు హరి,బిల్డోన మాజీ వైస్ఎంపీపీ వెంక టేశులు, టిడిపి సీనియర్ నాయకులు మిరపకాయల చంద్ర, నేమకళ్ళు మాజీ ఎంపీపీ మరిది పాముల సన్నప్ప, నంచర్ల శివలింగ, తోపాటు కూటమి నాయకులు ఆరుసార్ల గోపాల్, చిరంజీవి, తదితరుల ఆధ్వర్యంలో ఆర్టీసీ జోనల్ చైర్మన్ కు, ఆలూరు నియోజకవర్గం పరిశీలకులు,మాజీ జెడ్పిటిసి మీనాక్షి నాయుడు కు పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువా పూలదండలతో ఘనంగా సన్మానించారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు,జనార్దన్ స్వామి, బోగేష్ స్వామితిమ్మాపురం కండక్టర్ హుసేని, ఉమాపతి, బంటనహాళ్ గోపాల్, కొనంకి సతీష్, నీటి సంఘం అధ్యక్షులు ధనంజయ, రామదుర్గం దిగ్గయ్య, భూపాల్, హేమాంజనేయులు, శ్రీనివాసులు, సంఘాల భాస్కర్, దౌల్తాపురం హరినాథ్, మాజీ ఎంపీటీసీ నరసింహులు, శివన్న, తోపాటు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన విజయవంతం చేయండి

**హోళగుంద, జూలై 26,ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కర్నూలు జిల్లా పర్యటన విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షురాలు ఈ సుధా రాష్ట్ర కౌన్సిలింగ్ మెంబర్ చిదానంద అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ మొదటిసారిగా రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈనెల 29వ తేదీన కర్నూలు పర్యటనకు వస్తున్న సందర్భంగా హోళగుంద మండలం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా వారు కోరారు ఈ సమావేశం ఈర్లకట్ట దగ్గర ఉన్న ఉరవకొండ మఠంలో భారతీయ జనతా పార్టీ మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయవలసిందిగా క్రియాశీలక సభ్యులు శక్తి కేంద్ర ఇన్చార్జిలును, బూత్ కమిటీ అధ్యక్షులను, మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఏఈఎన్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ మహేష్ ఉలిగన్న, సీనియర్ లీడర్ జక్కన్న చారి, కాశీ విశ్వనాథ్ గౌడ్, శివరాజ్, బసవ, మల్లి ప్రేమవర్ధన్ రెడ్డి, బెనకప్ప, రామానుజన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజా తదితర బిజెపి కార్యకర్తలు రకార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి

**కొత్తపల్లె, జూలై 26, ప్రభాతవార్త:**



మండలంలోని రైతులకు యూరియా కొరత లేకుండా అవసరమైన మేరకు యూరియాను సరఫరా చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం మండలలోని సింగరాజుపల్లె గ్రామంలో శంకర్‌రెడ్డి అధ్యక్షతన రైతు సంఘం మండల సమావేశం నిర్వహించారు. అధికారులు ప్రజా ప్రతినిధులు యూరియా కొరత లేదని చెబుతున్నారు. గ్రామాల్లో సచివాలయాల చుట్టు రైతులు బారులు తీరి యూరియా కొరకు ఎదురుచుస్తున్నారు. అధికారులు ఒక్కోరైతుకు ఒకటి లేదా రెండు బ్యాగులు ఇస్తు చెతులు దులుపుకుంటున్నారు తప్ప అవసరమైన మేరకు రైతులకు యూరియా ఇవ్వడం లేదని ఆరోపించారు. జిల్లాలో పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా గంగన్న, ఉపాధ్యక్షులుగా శంకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్ సంజీవరాయుడు, సహాయ కార్యదర్శిగా జి దాస్‌తో పాటు 11 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ గోపాల్, శ్రీనివాసనాయక్, సుబ్బరాయుడు, మూర్తి, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి లో కొనసాగుతున్న సుపరిపాలనలో తొలిఅడుగు

**వెల్దుర్తి, జులై26, ప్రభాతవార్త:**



వెల్దుర్తి మండలంలోని గ్రామాల్లో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అల్లుగుండు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అబ్జర్వర్ ఆదినారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన జిల్లా తెదేపా నాయకులు సుబ్బరాయుడు,గ్రామ తెదేపా నాయకులు, కార్యకర్తలతో కలిసి కూటమి ప్రభుత్వ పాలన గురించి వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఫించన్లు, తల్లికివందనం, డిఎస్సీ, ఉద్యోగఅవకాశాలు, ఫీజురీఎంబర్స్‌మెంట్ ఇలా చాలా సంక్షేమపథకాలు ప్రజలకు అందుతున్నా యన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల తెదేపా నాయకులు పుల్లయ్య, టి.ఇ.బలరాంగౌడ్, బాలమద్ది, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సూదేపల్లిలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం..

మండలంలోని సూదేపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం శనివారం పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ జయరాముడు,పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించారు.

## బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులకు సన్మానం

– సచివాలయ ఉద్యోగుల సేవలు మరువలేనివి – సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి

**గడివేముల, జూలై26, ప్రభాతవార్త ;**



మండలంలోని గడిగరేవుల గ్రామంలోని సచివాలయంలో ఉదోయగం చేస్తూ బదిలీపై వెళ్తున్న సచివాలయ ఉద్యోగులకు శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది బదిలీ అయ్యారు. వారికి పూలమాలలు, దుశ్శాలువాలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని, పనిచేసే ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతగా పనిచేస్తూ ప్రతి ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందన్నారు. సచివాలయ ఉద్యోగుల సేవలు మరువలేనివన్నారు. ఎక్కడ పనిచేసే నిబద్ధతతో, బాధ్యతాయుతంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరాసు హరినాథ్‌రెడ్డి, ఐసాని వెంకటేశ్వర్‌రెడ్డి, గోపాలయ్య, కో ఆప్షన్ మెంబర్ హుసేన్‌బాషా, వెంకటరమణ, శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రఫిక్ అహ్మద్ మృతి బాధాకరం బీసీ రాజారెడ్డి

**బనగానపల్లె రూరల్, జులై 26, ప్రభాతవార్త :**



బనగానపల్లె పట్టణం గౌండ వీధికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, టిడిపి కార్యకర్త రఫీ అహ్మద్(68) మృతి బాధాకరమని ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు, బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. రఫిక్ అహ్మద్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ రాజా రెడ్డి శనివారం రఫిక్ అహ్మద్ భౌతిక కాయానికి నివాళర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు . బీసీ రాజారెడ్డి వెంట టిడిపి నాయకులు వెల్ కం ఫోటో స్టూడియో అల్తాఫ్ , సద్దాం , హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సంఘం హైదర్ , కాపులపల్లె సర్పంచ్ తులసి రెడ్డి, నుసి విష్ణువర్ధన్ రెడ్డి, ఉన్నారు.

## గాయత్రి మంత్రంతో మార్మోగిన కర్నూలు

**కర్నూలు విద్య, జూలై 26, ప్రభాతవార్త:**



శ్రీగాయత్రీ పరివార్ హరిద్వార్ వారి పర్యవేక్షణలో కర్నూలు జిల్లా గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతా భగవతిదేవి జన్మ శతాబ్ది పురస్కరించుకొని కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మీనారాయణ కళ్యాణమండపం బళ్లారి రోడ్డులో 108 కుండలాల గాయత్రి మహా జ్ఞానయజ్ఞం హరిద్వార్ నుండి వచ్చిన గాయత్రి ఉపాసకుల వేద మంత్రోచ్ఛరణలతో మహా గాయత్రి యజ్ఞం జరిగింది. ఈగాయత్రి మహాయజ్ఞంలో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన గాయత్రి మాత భక్తులు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. యజ్ఞానికి హాజరయిన భక్తులకు గాయత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమంలో గాయత్రి ఫౌండేషన్ అధ్యక్షులు జూలకంటి రఘునాథ్‌రెడ్డి, లక్ష్మీ సరోజ,గాయత్రి ఉపాసకులు నరసప్ప, బాలకృష్ణస్వామి ఆచారి, స్వయం ప్రభ, రమణాచలం,

## గడప గడపకు సుపరిపాలనలో తొలి అడుగు

**రుద్రవరం, జూలై 26, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని పలు వీధుల్లో గడప గడపకు సుపరిపాలన తొలి అడుగులో భాగంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు గడప గడపకు వెళ్లి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమ పథకాల గురించి కరపత్రాలతో వివరిస్తున్నామని తెదేపా కార్యకర్తలు బండల శ్రీను, జి బండల సురేష్, అన్నదాత ఓబులయ్య, మొలక గురుప్రసాద్‌లు శనివారం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బొంతా వెంకటేశ్వర్లు తదితరులు తెదేపా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల పూర్వవిద్యార్థినికి గోల్డ్ మెడల్

**మహానంది, జూలై 26, ప్రభాతవార్త:**



మహానంది వ్యవసాయ కళాశాలలో 2021-23లో పీజీ చేసిన విద్యార్థిని వల్లూరి సంధ్యరాణికి యూనివర్శిటి గోల్డ్‌మెడల్ అందించినట్లు అసోసియేట్ డీన్ డాక్టర్ వి జయలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అగ్రానమి అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లిశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంధ్యరాణి శనగ పంటలో రైజోబియం, సివిడ్ ప్రభావం అంశంపై పరిశోధన చేశారని తెలిపారు. ఈనెల 24న జరిగిన ఎన్జీరంగా యూనివర్శిటి 57వ వార్షికోత్సవం వేడుకలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ద్వారా బంగారు పతకం అందుకున్నట్లు చెప్పారు. బంగారు పతకం అందుకున్న ఈ పీజీ విద్యార్థిని సంధ్యరాణిని కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రభుత్వ సర్వజన వైద్యశాల అభివృద్ధి

: సర్వజన వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పిటి సాయి ప్రదీప్

**కర్నూలు హాస్పిటల్, జూలై 26, ప్రభాతవార్త :**



కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల లో రోగుల సహాయకుల కోసం విశ్రాంతి భవనం ప్రతిపాదనలకు ఆమోదించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ యాదవ్ ఇందుకు సహకరించిన జిల్లా మంత్రివర్యులు టీజీ భరత్ ధన్యవాదాలు తెలిపారు కర్నూలు సర్వజనాసుపత్రిలో రోగుల సహాయకుల కోసం రూ.14 .15కోట్ల ఖర్చుతో విశ్రాంతి భవనం, నిర్మాణానికి ముందుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ సంస్థ కర్నూలు సర్వజనాసుపత్రిలో ఇన్పేషెంట్ల కోసం 1700 పడకలున్నాయి. ఇందులో 150 క్యాన్సర్ పేషెంట్ల కోసం కేటాయించారు. ప్రతి రోజూ 90 శాతానికి పైగా రోగులతో నిండుతున్నాయని, ఈ నేపథ్యంలో రోగుల సహాయకుల అవసరాల కోసం అన్ని వసతులతో కూడిన విశ్రాంతి భవనం అవసరముందని ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు . ఈ మేరకు వచ్చిన ప్రతిపాదనను సమగ్ర పరిశీలనానంతరం వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదించారు. ఈ విషయంపై హాస్పిటల్ వృద్ధి కమిటీ సభ్యులు సాయి సందీప్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆలయ ఉప అర్చకులు పూజన్నస్వామి మృతి బాధాకరం

– పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన కౌతాళం సొసైటీ చైర్మన్

**కౌతాళం, జూలై26, ప్రభాతవార్త;**



మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామివారి ఆలయంలో ఉప అర్చకులుగా పనిచేస్తున్న పూజన్నస్వామి శనివారం ఉదయం గుండెపోటుకు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ నాయులు, కౌతాళం సొసైటీ చైర్మన్ అల్లూరి వెంకటపతిరాజు, టీడీపీ సీనియర్ నాయకులు ఎరిగేరి రామలింగ, డాక్టర్ రాజానంద్, ఉరుకుంద గ్రామానికి వెళ్లి పూజన్నస్వామి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ పూజన్నస్వామి మృతి బాధాకరమని వాపోయారు. ఆయన ఆత్మ శాంతికలగాలని ప్రార్థించారు. బాధితా కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రణమండల ఆంజనేయస్వామి ఆలయానికి ఉచిత బస్సు ఏర్పాటు

– బస్సును ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు విట్టా రమేష్

**ఆదోనిటౌన్, జూలై26, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారి శ్రావణ మాస ఉత్సవాలకు ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుంచి ఉచిత బస్సును శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు విట్టా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆదోని డిపో యాజమాన్యంతో మాట్లాడి ఉచిత బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బస్సు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు అందుబాటులో ఉంటుందన్నారు. పట్టణంలోని శ్రీనివాసభవన్ నుంచి రణమండల కొండకు వెళ్తుందన్నారు. ప్రతిరోజూ 7 నుంచి 8 ట్రిప్పులు సర్వీసు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్రవాహన చోధకులకు హెల్మెంట్ తప్పనిసరి

– ఎస్ ఐ జగన్ మోహన్

**బండిఆత్మకూరు, జూలై 26, ప్రభాతవార్త:**



ద్విచక్రవాహనాలు నడిపితే తప్పనిసరిగా హెల్మెంట్ ధరలించాలని బండిఆత్మకూరు ఎస్ఐ జగన్‌మోహన్ అన్నారు. సోమవారం మండలంలోని బండిఆత్మకూరు సంతజూటూరు మధ్య ఉన్న వారధి దగ్గర వాహనదారులకు, యువతకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డుపైకి వస్తే ద్విచక్రవాహనదారులు హెల్మెంట్‌తో రావాలని అవగాహన కల్పించారు. మద్యం సేవించి, హెల్మెంట్, సీట్‌బెల్టు లేదకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. ప్రతి వాహనదారుడు తప్పక మోటార్ వెహికల్ నిబంధనలు పాటించాలని పరిమితి వేగంతో పయనించాలని మలుపుల వద్ద హరన్ తప్పనిసరిగా వినియోగించాలన్నారు. ద్విచక్రవాహనదారులు త్రిబుల్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని వాహనదారులు నిబంధనలు పాటించి ప్రయాణం చేయడం వల్ల సురక్షితంగా ఇళ్ళకు చేరవచ్చున్నారు. ద్విచక్రవాహనాదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరలించాలని లేనిపక్షంలో చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.

## బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు పర్యటన జయప్రదం చేయండి

**నందికొట్కూరు,జూలై 26,ప్రభాతవార్త:**



ఈ నెల 28న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నంద్యాల పర్యటనకు వస్తున్నందున జయప్రదం చేయాలని పట్లణ బిజెపి అధ్యక్షులు తెలిపారు. శనివారం స్తానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో నియోజకవర్గం కో-ఆర్డినేటర్ చల్లా దామోదర్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర అధ్యక్షుడుగా తొలిసారి జిల్లా పర్యటనకు వస్తున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా నాయకులు గూడూరు రవికుమార్‌రెడ్డి, జల్లు మధు, నాగేం ద్ర, చంద్రశేఖర్,పోలిశెట్టి ఈశ్వరప్రసాద్, గద్దాలే శ్రీకాంత్‌రావు, కృష్ణయాదవ్, రాజ్‌కుమార్, సురేష్, రాజశేఖర్,మధుకుమార్, నిఖిల్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణంతో మారుమోగిన వెంకటాపురం

: నాలుగో శనివారం జాతర..!

**ఎమ్మిగనూరు క్రైం, జూలై 26 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని వెంకటాపురం కాలనీ యందు వెలసిన శ్రీగుంటిరంగ స్వామి విగ్రహానికి ఆలయ అర్చకులు శనివారం జలాభిషేకం నిర్వహించారు. పురాతన కాలం నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం ప్రతి ఏటా శ్రావణ మాసం మొదటి శనివారం అర్థరాత్రి రెండు గంటల సమయంలో తుంగభద్ర నదికి పాదయాత్రగా వందల సంఖ్యలో భక్తులు బయలుదేరి నది దగ్గర పూజలు నిర్వహించి జలాన్ని తీసుకురావడం జరుగుతుంది. అదే రోజే తిరిగి మధ్యాహ్నం 12 గంటల సమయానికి తిరిగి స్వంత గ్రామానికి చేరుకొని దేవాలయం చుట్టూ ప్రదీక్షణలు చేసి స్వామి వారికి జలాభిషేకం నిర్వహించడం ప్రతి ఏటా వస్తున్న ఆనవాయితీ. ప్రదీక్షణలు చేసే సమయంలో ప్రజలు పోర్లు దండాలు చేస్తూ నేలపై పడుకోవడం వారిపై భక్తులు దాటుకుంటు పోవడం వల్ల ఆనారోగ్య సమస్యలు తోలిగిపోయి ఆరోగ్యంగా ఉంటారని నమ్మకం. అంతేకాకుండా ఏడాదికి ఒకసారి నదికి వెళ్లి జలాన్ని తీసుకువచ్చి కాలనీలో వెలసిన గ్రామ దేవతలకు కూడ జలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. కాలనీలో ప్రజలం దరూ సుఖ సంతోషాలతో ఉండేందుకు ప్రతి ఇంటి నుంచి ఒక యువకుడు జలాన్ని తీసుకువచ్చేందుకు బయలు దేరడం జరుగుతుంది. దాదాపు వందల సంఖ్యలో కలసి భక్తులు గోవిందా.. గోవిందా.. అనే నామస్మరణంతో అర్థరాత్రి పాదయాత్రగా పలు గ్రామాలపై వెళ్లితే గ్రామాల్లో ప్రజలు వెంకటాపురం కాలనీ భక్తులు తుంగభద్ర నదికి జలాన్ని తీసుకువచ్చేందుకు వెళ్లుతున్నారని చర్చించుకోవడం విశేషం. భక్తులు తీసుకెళ్లిన ఆయుధాలకు పుష్పాలంకరణ చేసి శ్రీగుంటిరంగ స్వామి దేవాలయం చుట్టూ ప్రదీక్షణలు చేసి అనంతరం ఆయుదాలను దేవాలయంలో ఉంచి విశ్రాంతి తీసుకోవడం జరిగింది.





భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని మొక్కుబడి దారులు ఏర్పాటు చేయడం జరిగింది. సాయంత్రం సమయంలో నదికి వెళ్లి తీసుకు వచ్చిన జలాన్ని గ్రామాల్లో వెలసిన గ్రామ దేవతలకు మంగళ వాయిద్యాలతో బయలుదేరి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భజన బృందం భజన కార్యక్రమాలు చేపట్టారు. నాలుగవ శనివారం శ్రీగుంటి రంగస్వామి రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దల సమక్షం లో నిర్వహించడం జరుగుతుంది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా.. టీడీపీ ఎమ్మెల్సీ బిటి నాయుడు

**ఆదోని జులై 26 ప్రభాతవార్త.** ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడును నియమిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఎమ్మెల్యేల కోట కింద రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ నాయుడును ఆదోని మున్సిపాలిటీ కార్యాలయంలో ఎక్స్ అఫీషియో మెంబర్గా ప్రోటోకాల్ పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కార్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం రాత్రి ఉత్తర్వులు పంపడం జరిగింది. ఎమ్మెల్యేల కోటా రెండవసారి బిటి నాయుడును ఎమ్మెల్సీగా ఎన్నుకోవడం జరిగింది. 2009, 2014 రెండుసార్లు కర్నూలు పార్లమెంట్ నుండి ఎంపీగా పోటీ చేసి, అనంతపురం జిల్లా టిడిపి ఇన్చార్జిగా, టిడిపి పార్టీలో రెండుసార్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, వాల్మీకి బోయ ఫెడరేషన్ ఛైర్మన్గా, కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీ ఉపనాయకుడిగా అప్పటి ప్రభుత్వం తీరుపై ఎనలేని పోరాటాలు చేసి



పార్టీకి ఎనలేని సేవలు చేయడంతో టిడిపి జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బిటి నాయుడు పార్టీకి చేసిన సేవలను గుర్తించి రెండవసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వడం జరిగింది. ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఎం.ఏ, ఎల్.ఎల్.బి పూర్తిచేసి న్యాయవాది వృత్తిలో 20 ఏళ్లకు పైగా జిల్లా కోర్టు నుండి హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయవాదిగా, విద్యావేత్తగా, మచ్చలేని రాజకీయ నాయకునిగా పార్టీకి విధేయుడుగా పనిచేయడంతోనే టిడిపి పార్టీ చరిత్రలో వరుసగా రెండవసారి ఎమ్మెల్సీగా బిటి నాయుడుకు అవకాశం ఇచ్చి పార్టీ చరిత్ర తిరగ రాశారనీ చెప్పవచ్చు. పార్టీకి విధేయుడుగా ఉన్నటువంటి ఎమ్మెల్సీ బీటీ నాయుడును ఆదోనిని అభివృద్ధి పథంలో నడపాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదోని మున్సిపాలిటీలో ఎక్స్ అఫీషియో మెంబర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆదోనినీ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, క్యాబినెట్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించుకునే నిబద్ధత, పట్టుదల కలిగిన ఎమ్మెల్సీ బీటీ నాయుడును ఆదోని మున్సిపల్ ఎక్స్ అఫీషియో మెంబర్గా నియమించడం పట్ల నియోజకవర్గంలోని ప్రజలు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బిటి నాయుడు శ్రేయోభిలాషులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

## పింఛన్ మంజూరు చేసిన బీసీ రాజారెడ్డి

: 49 ఏళ్లుగా వింత వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీదేవి
: సొంత డబ్బులతో ప్రతి నెల రూ.500 బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె రూరల్, జులై 26, ప్రభాతవార్త:** గత 49 సంవత్సరాలుగా వింత వ్యాధితో బాధపడుతున్న లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేసి ఉమ్మడి కర్నూలు జిల్లాల మాజీ టెలికామ్ అడ్వైజరీ మెంబెర్, అరుణ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు,బనగానపల్లె గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కోవెలకుంట్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన పద్మావతి బాయి, నరసింగరావు దంపతులకు 49 ఏళ్ల క్రితం లక్ష్మీదేవి అనే ఓ కుమార్తె జన్మించింది. పుట్టినప్పటినుంచి లక్ష్మీదేవి వింత వ్యాధితో బాధపడుతోంది. కనీసం నడవలేక ఎటువంటి కదలికలు లేక ఉలుకు పలుకు లేకుండా ఉంటున్న లక్ష్మీదేవిని 49 ఏళ్లుగా తల్లి పద్మ పద్మావతి బాయి అన్ని తానై చూసుకుంటుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో హౌస్ హోల్డింగ్ మ్యాప్ పుణ్యమా అని లక్ష్మీదేవికి వస్తున్న వికలాంగ పెన్షన్ కూడా రద్దు కావడంతో పద్మావతి బాయి కి కుటుంబ పోషణ భారంగా మారింది. కొన్ని సామాజిక మాధ్యమల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బీసీ రాజారెడ్డి మానవత హృదయంతో స్పందించి ప్రతినెల రూ.500 చొప్పున, తమ సొంత డబ్బులతో లక్ష్మీదేవికి పింఛన్ మంజూరు చేశారు. శనివారం రూ.500 పింఛను లక్ష్మీదేవికి అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు బీసీ రాజారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నుసి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి లక్ష్మీనరసింహాస్వామి కుంభాబిషేక పూజలు



**కొలిమిగుండ్ల, జూలై 26, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని కొండపై ఉన్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి కుంభాభిషేక మహోత్ స్వ పూజలు నేటి నుండి రాంకో సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కొండపై నిర్మించిన లక్ష్మీనరసింహా స్వామి ఆలయం కాలక్రమేణ జీర్ణావస్థకు చేరుకోవడంతో రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం కోట్ల రూపాయలు ఆలయ జీనోద్ధరణ పనులకు వెచ్చించి ప్రహరీ గోడను, గాలి గోపురాలను గర్భగుడి మండపాలను, మెట్లను నూతనంగా నిర్మించి మరియు కోనేరుకు మరమ్మత్తులు చేయించి లైటింగ్లు ఏర్పాటు చేసి నేటి నుండి బుధవారం వరకు దేవాలయ మహాసంప్రోక్షణ కుంభాభిషేక పూజలు తిరుపతి తిరుమల దేవస్థానం ఆగమ పండితులచే పూజాకార్యక్రమాలు నిరవహిస్తున్నట్లు రాంకో యాజమాన్యం వారు తెలియజేశారు. ఈకార్యక్రమానికి వివిధ మండలంలోని అన్ని గ్రామాల వారు పాల్గొనాలని ఈసందర ్భంగా రాంకో యాజమాన్యం వారు కోరుతున్నారు. నాలుగురోజుల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున ్నట్లు తెలిపారు.

## టిబి రహిత కొరకు ప్రజలు అందరు సహకరించాలి




**ఆత్మకూరు, జూలై26, ప్రభాతవార్త:** టిబి రహిత సమాజం కొరకు ప్రజలందరు సహకరించాలని జిల్లా క్షయ నివారణ అధికారి వైద్యాధికారి శారదబాయి, బైర్లూటి వైద్యాధికారి పవన్కుమార్లు అన్నారు. మండల పరిధిలోని పెద్ద అనంతపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ కార్యక్రమం, క్షయవ్యాదిపై సమగ్రంగా పరీక్షలు తనిఖీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు మించిన ఎడతెరిపి లేని దగ్గు, జ్వరం, గళ్ల, గళ్లలో రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, సాయంత్రం పూట చెమటలు పట్టడం, చిన్నపిల్లలు బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, సాయంత్రం పూట చెమటలు పట్టడం ఏదైనా రోగం చాల రోజుల నుండి తగ్గకుండా ఉన్నటువంటి వాలు క్షయ వ్యాది సంబందించిన గళ్ల పరీక్షలు చేయించుకోవాలన్నారు. వీరి వెంటా టిబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తాన్నయ్య, చెరువు రవికుమార్, రామచంద్రుడు, రమేష్, శివ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రణమండల ఆంజనేయస్వామి ఆలయానికి ఉచిత బస్సు ఏర్పాటు

- బస్సును ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర నాయకులు విట్టా రమేష్

**ఆదోనిటౌన్, జూలై26, ప్రభాతవార్త;** ఆదోని పట్టణ ప్రజల ఇలవేల్పు శ్రీ రణమండల ఆంజనేయస్వామి వారి శ్రావణ మాస ఉత్స వాలకు ఏపీఎస్ ఆర్టీసీ డిపో నుంచి ఉచిత బస్సును శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు విట్టా రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆదోని డిపో యాజమాన్యంతో మాట్లాడి ఉచిత బస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బస్సు ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు అందుబాటులో ఉంటుందన్నారు. పట్టణంలోని



శ్రీనివాసభవన్ నుంచి రణమండల కొండకు వెళ్తుందన్నారు. ప్రతిరోజూ 7 నుంచి 8 ట్రిప్పులు సర్వీసు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# నదీ ప్రవాహాన్ని పరిశీలించిన.. తహసీల్దార్

- నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- తహసీల్దార్ రమాదేవి

**మంత్రాలయం, జూలై26, ప్రభాతవార్త;** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం వద్ద ప్రవహిస్తున్న తుంగభద్ర నదీ ప్రవాహాన్ని తహసీల్దార్ రమాదేవి శనివారం పరిశీలించారు. కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలకు తుంగభద్ర డ్యాం నిండుకుండలా ఉండడంతో అధికారులు వరదనీటిని దిగువకు వదిలారు. సుమారు 60 నుంచి 90 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. ఇందులో భాగంగా తహసీల్దార్ నదవీ ప్రవాహాన్ని పరిశిలించారు. నదీతీర గ్రామాలైన టి.నారాయణపురం, కాచాపురం, రాంపురం, మాధవరం, మంత్రాలయం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా శ్రీ రాఘవేంద్రస్వామి



భక్తులు పుణ్యస్నానాలు ఆచరించకూడదన్నారు. ఆయా గ్రామాల వీఆర్వోలు ప్రజలను, రైతులను అప్రమత్తంగా చేయాలన్నారు. వీరి వెంట ఆర్ఐ జనార్ధన్, వీఆర్వో అల్లాబకాష్ తదితరులు ఉన్నారు.

# రాయల సీమ అబివృద్దే బిజేపి ద్యేయం : అబిరుచి మధు

: రాయలసీమలో సమస్యలు ప్రకటనలకే పరిమితం
: 28న బిజేపి నూతన రాష్ట్ర అద్యక్షులు రాక..

**నంద్యాల, జూలై 26,ప్రభాతవార్తప్రతినిధి** రాయలన సీమను గత పాలనకుల ఏమాత్రము పట్టించుకోలేదని కేవలము ప్రకటనకే పరిమితబము చేశారని అందులకు బిజేపి సీమ అబివృద్దే ద్యేయంగా పని చేస్తుందని .జిల్లా బిజేపి అద్యక్షులు అబిరుచి మదు అన్నారు. శనివారము ఉదయం స్థానిక బిజేపి పార్టి కార్యాలయం జిల్లా బిజేపి అద్యక్షలు అబిరుచి మదు మీడియా సమావేషము నిర్వహించారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ రాయలసీమ అబివృద్దిపై గత పాలకులు చాలా నిర్లక్ష దోరని అవలంబించారన్నారు. అందుకే సీమను అబివృద్ది చేయలనే తలంపుతో బిజేపి పార్టి మందుకు అడుగులు వేస్తుందన్నారు. సీమలో ఎన్నో సమస్యలు ఉన్న కూడా గత పాలకులు పట్టించుకోలేదన్నారు. నీటి సమస్య ప్రాజెక్టులు, ఇలా ఒక్కటేమిటి చాలా ఉన్నాయన్నారు. అందుకే సీమను సస్యశామలము చేయాలనే కృతనిశ్చముతో బిజేపి పార్టి ద్యేయంగా పెటుకుందాన్నారు. అందుకే బిజేపి రాష్ట్ర సారది; పివి యన్.మాదవ్ మొదటి సారిగా సీమలో పర్యటిస్తున్నారని చెప్పారు. అయన రాక సందర్బముగా బిజేపి జిల్లా కార్యవర్గం బారీ ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. కూటిమి ప్రభుత్వం ఒప్పందములో బాగంగా వచ్చే యంపిటిసి, జెడిపిటిసి మున్సు పల్ ,లోకల్ బాడీ ఎన్నికల్లో బిజేపి పార్టి సత్తా చాటే విదముగా కార్యకర్తలు బలమైన నిర్మాణ్మాతక వ్యూహం చేపతున్నారని చెప్పారు. ఈ ఎన్నికల్లో బిజేపి సత్తా ఎలా ఉంటుందో చూపిస్తామని చెప్పారు. సీమకు అవసరాలను గుర్తించి బిజేపి నూతన సారథికి నివేదిక ఇస్తామన్నారు.ఈ నివేదిక అదారముగా కూటమి ప్రభుత్వంతో సీమను అబివృద్ది వైపు నడిపిస్తామన్నారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజేపి బూత్ స్థాయి నుంచి రాష్ట్ర కమిటి నిర్మాణం రాష్ట్ర అద్యక్షల నియమావకముతో పూర్తి స్థాయి లో కార్యకర్తలను తయారు చేయడమే లక్ష్యంగా ఉన్నామన్నారు. సీమ అబివృద్దిద్యేయంగా మా పార్టి మును ముందు చేపట్టే కార్యక్రమాలు సీమలకు మేలు చేసేవిదముగా ఉంటాయని చెప్పారు. నాటి ఉమ్మడి



రాష్ట్రం మొదలు నేటి ప్రత్యేకరాష్ట్రంలో కూడా సీమకు పాలకులు అన్యాయం చేశారని అరోపించారు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సామేత మాదిరగా సభలు సమావేషాల్లో విపరీతమైన ప్రసంగాలు చెబుతారు. వారు పని పూర్తి కాగనే సీమను సీమను నలిపినట్లుగ నలుపుతున్నారని అరోపించారు. సీమ కోసం 2017లో మంచినీటి సమస్య తీర్చడానికి మంజూరు చేసిన అమృత స్కీమ్ నేటికి పూర్తి కాక అసంపూర్తిగా సాగుతుందని అరోపించారు. 8 సంవత్స రాలు గడిచిన కూడా పలితము రాలేదన్నారు. అలాగే కేంద్రము నిదులతోజాతీయ రమదారులునూతన రైల్వే మార్గాలు పల్లె ప్రగతి కోసం సిసిరోడ్డు, డ్రైనేజి మరుగుదొడ్లు నివాస గృహాలు, ఉచిత రేషన్, పించనులు ఉపాది మామీ పథకము కేంద్రము అందించే నిదులతో నడుస్తున్నాయని చెప్పారు. కేంద్రములో అదికారములో ఉన్న మా పార్టి ఇచ్చే ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా చేరడానిక కొంత సమయం గ్యాప్ వచ్చిందన్నారు. అందుకే బిజేపి పార్టి నూతన రాష్ట్ర అద్యక్షలకుగా పివియన్.మాదవ్ను నియమించిందన్నారు.అయన సారథ్యంలో కేంద్రము అందించే పథకాలు పూర్తి స్థాయిలో ప్రజల్లో వెళ్లుతాయని చెప్పారు. అందులో బాగంగనే ఈ నెల 27న రాత్రి రాష్ట్ర అద్యక్షలు పివియన్ మాదవ్ నంద్యాలకు చేరుకుని సూరజ్ గ్రాండ్లో బస చేస్తారని చెప్పారు అనంతరము 28న ఏర్పాటు చేస్తున్న సభకు హజరై ప్రజలతో ముఖాఖి కార్యక్రమము నిర్వహిస్తారని చెప్పారు. జిల్లా పార్టి కార్యాయంలోఉదయం 9గంటలకు అల్పాహారము ముగించుకుని కాసేపు గ్రామస్థాయి కార్యకర్తలతో సమావేషము నిర్వహిస్తారని చెప్పారు. అనంతరము పద్మావతి నగరుఆర్చి నుండి శోభాయానముగా పట్టణ పురవీదులు గుండా శోబాయాత్ర సాగుతుందన్నారు. అందు కోసం నంద్యాల పట్టణమంతా శోభవచ్చేలా తీర్యిదిద్దుతూ వేలాది మంది బిజేపి కార్యకర్తల మద్య శోబా యాత్ర మున్సు పల్ కార్యాలయం మీదుగా సౌజన్య ఫంక్షన్హాలు వద్దరు చేరుకుంటుందన్నారు. అక్కడ సమావేషము అనంతరము సాయంత్రము 4నుండి 5గంటలవరకు జల్లా పార్టి కార్యాయలంలో మీడియా సమావేషము నిర్వహించడము జరుగుతుందన్నారు. ఇందులో రాయలసీమసమస్యలు రోడ్డు ,రైల్వే వ్యవసాయం రావల్సిన కళాశాలలు కేంద్ర పథకాలతో పాటు అన్ని సమస్యలు అయన దృష్టికి తీసుకుని వెళ్లుతామన్నారు. అనంతరము స్టేట్ బ్యాంకు కాలనీలో రామకష్ణావిద్యాసంస్తల అదినేత రామకృస్ణారెడ్డి నివాసములో మేదావులు, వ్యాపార వేత్తలు రాజకీయలకు అతీతంగా అందరూ వివిద రంగాల్లో నెలకొన్న సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని పోయే సమస్యలు తీర్చే ప్రయత్నము చేయడమన్నారు.రాష్ట్ర స్థాయి సమస్యటు కూటమి ప్రభుత్వంలో బాగస్వామిఅయినబిజేపి పార్టి ప్రజల వెంట ఉంటుందని అనేపదానికి నిదర్శనముఅన్నారు. ప్రదానంగా నంద్యాల జిల్లాలో నెలకొన్న దీర్గకాలిక సమస్యలు పరిస్కారించేందుకు మంచి అవకాశము అన్నారు. బిజేపి పార్టి రాష్ట్ర అద్యక్షలు మాదవ నంద్యాలపర్యటనను విజయవంతము చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నిమ్మకాయల సుదాకర, కొసెట్టిచంద్రశేఖరు,పసుపు రవికుమారు, ఉపేంద్రనాథ్ రెడ్డి మురళీచౌదరి పాల్గొన్నారు.

## రఫీక్ అహ్మద్ మృతికి బీసీ ఇందిరా రెడ్డి సంతాపం



**బనగానపల్లె రూరల్, జులై 26, ప్రభాతవార్త:** బనగానపల్లి పట్టణంలోని గౌండ వీధికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, టీడీపీ కార్యకర్త రఫీక్ అహ్మద్(68) మృతి తీవ్ర దిగ్భ్రాంతి కలిగించిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలికసదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిరా రెడ్డి తెలిపారు.వారి మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. రఫీక్ అహ్మద్ మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులుకు బీసీ ఇందిరా రెడ్డి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రఫీక్ అహ్మద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ..వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ జిల్లా అధికారులు వస్తేనే బస్టాండులో తాగునీరు

**పత్తికొండ,జూలై 26,ప్రభాతవార్త:** నిత్యం ప్రయాణికులతో రద్దీగా పత్తికొండ ఆర్టీసీ బస్టాండులో మండుటెడ కాలంలో కూడా బస్టాండులో త్రాగేందుకు మంచి నీరు ఏర్పాటు చేయని అధికారులు హఠాత్తుగా బస్టాండులో త్రాగు నీరు ఏర్పాటు చేయడంపై ప్రయాణికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అసలు విషయానికి వస్తే శనివారం ఆర్టీసీ డిపోను పరిశీలించేందుకు



జిల్లా అధికారులు ఆర్.ఎం. సి.ఎం.ఈ.లు కర్నూలు, ఆదోని డిపో మేనేజర్లు వచ్చారు. వారు బస్టాండును పరిశీలిస్తారని స్తానిక ఆర్టీసీ అధికారులు బస్టాండుపై దృష్టిసారించి పరిశుభ్రతతో ప్రయాణికులు త్రాగేందుకు మంచినీరును ఏర్పాటు చేశారు. ఎంతో కాలంగా బస్టాండులో త్రాగునీరు లేక ఉన్న కోళాయిలు తుప్పుటి అపరిశుభ్రతకు నిలయంగా మారిన పట్టించుకోని స్తానిక అధికారులు ఉన్నతాధికారులు వస్తున్నారని చేస్తున్న హాంగామాపై ప్రయాణికులు ముక్కున వేలేసుకున్నారు. త్రాగేందుకు నీరు కొనాలంటే బస్టాండులో అధిక ధరలకు అమ్ముతున్నారని కొనలేక పోతున్నామని ప్రయాణికులు తెలిపారు. నిత్యం అధికారులు ఇలా పర్యవేక్షిస్తే బస్టాండులు బాగుంటాయని ప్రయాణికులు చర్చించుకున్నారు.

## కొలిమిగుండ్లలో మండల సర్వసభ్య సమావేశం

- సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల




**కొలిమిగుండ్ల, జూలై 26, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల కేంద్ర మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మండల అధ్యక్షులు నాగవేణి, తహశీల్దార్, ఎంపీడిఓ శివప్రసాద్రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా కర్నూలు నంద్యాల ఉమ్మడి జిల్లాల జడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి హాజరయ్యారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి కదా ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రశ్నించారు. అంకిరెడ్డిపల్లెలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తాగునీటి ఖాళీబిందెలతో రోడ్లపైకి వచ్చేపరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఉపాధి హామి పనుల్లోజరిగిన అక్రమాల గురించి విజిలెన్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని అధికారులను హెచ్చరించారు. ఈసమావేశానికి అన్నిశాఖల అధికారులు సర్పంచ్లు,ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి : ఎస్ఐ నాగార్జునరెడ్డి

**గడివేముల, జూలై26, ప్రభాతవార్త;** ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోలీస్స్టేషన్ ఆవరణలో పాఠశాలల స్కూల్, కళాశాలల బస్ల డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీపై కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ అదిరాజ్సింగ్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల



బస్సు డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. బస్సుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పర్మిట్, ఫిట్నెస్, పొల్యూషన్ సర్టిఫికెట్లను కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సు, యూనిఫాం, స్కూలల్బస్సులలో అగ్నిమాపక పరికరాలు, ఇనుప మెష్తో విండో బ్లాకింగ్, రోజువారీ బస్సు కండిషన్ తనిఖీ చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పికప్ మరియు డ్రాప్ సమయంలో విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వేగంగా వెళ్లకుండా పరిమిత స్థాయిలో వెళ్లాలని సూచించారు.